Visit us @ http://epaper.suryaa.com

ప్రతి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

గురువారం,18 జూలై 2024, పేజీలు : 04

విలేకరులు కావలెను.

17 సంవత్సరాలుగా పాఠకుల మన్ననలు పొందుతున్న సూర్య దిన పత్రికలో పని చేయుటకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల వారీగా నిజాయితీ, నిబద్దత కలిగిన విలేకరులు కావలెను.

సంప్రదించండి....
72070 10600
98491 10524
www.suryaakmrnzb@gmail.com

## ద్విచక్ర వాహనం ట్రాలీ ఆటో ఢీ..

### వ్యక్తికి తీవ్ర గాయాలు హైదరాబాద్ తరలింపు

ఎల్లారెడ్డి, జూలై 17, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి కామారెడ్డి ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనం ను ట్రాలీ ఆటో ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బుధవారం సాయంత్రం ఎల్లారెడ్డి మండలం లోని హాజీపూర్ గ్రామ సరిహద్దు వద్ద కామారెడ్డి నుండి బైక్ పై ఎల్లారెడ్డి కి వస్తున్నా మమ్మద్ హాజీ (36) ఎల్లారెడ్డి నుండి కామారెడ్డి వెళ్తున్న ట్రాలీ ఆటో ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు తగిలాయి. దీంతో మహమ్మద్ హాజీని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించినట్లు ఎస్సై మహేష్ బొజ్జ తెలిపారు.



## విఠలేశ్వర స్వామి ని దర్శించుకున్న

### ఏనుగు రవీందర్ రెడ్డి...

బీర్కూర్, జూలై 17, సూర్య మేజర్ న్యూస్



ఏకాదశి రోజు ని పురస్కరించుకొని బుధవారం రోజు భైరపూర్ విట్టలేశ్వరుణ్ణి ఏనుగు రవీందర్ రెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు మాజీ జడ్పీటీసీ శ్రీ ద్రోణవల్లి సతీష్ తీర్థ ప్రసాదాలు అందచేసి శాలువతో సత్కరించారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ స్వరూప శ్రీనివాస్ యాదవ్ , కాంగ్రెస్ నాయకులు బస్వరాజు పటేల్, కమలాకర్ రెడ్డి, పోగు నారాయణ, పుల్లేని బాబు, దండు గంగాధర్, రామకృష్ణ, అంజిరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంట రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్

### యూనిట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 17

పాల్వంచ మండలంలోని రైతు వేదిక లో గురువారం పంట రుణమాఫీ మరియు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభోత్సవం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు రైతులు అందరూ తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాచారెడ్డి వ్యవసాయ అధికారి ప్రభాకర్ తెలిపారు.

## రానున్న స్థానిక ఎన్నికల్లో

### వార్డు సభ్యుని నుండి జడ్పీ ఛైర్మెన్ వరకు అన్ని బీజేపీ ఖాతాలో పడాలి.

కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి






కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 17, సూర్య మేజర్ న్యూస్

కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అరుణా తారా అధ్యక్షతన కామారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. మొదట బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తారా బీజేపీ జండా ఆవిష్కరణ చేయటం జరిగింది. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జరిగిన అంశాలపై తీర్మానాలు చేసి ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ., గత పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో బీజేపీ ఆధిక్యత ప్రదర్శించింది అని, కానీ క్షేత్రస్థాయిలో పార్టీ ఇంకా బలపడాల్సి ఉంది అని అన్నారు. ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పని చేస్తే స్థానిక సంస్థల్లో బీజేపీదే విజయం అని ఆశాభావం వ్యక్తంచేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో వార్డు సభ్యుని నుండి జడ్పీ ఛైర్మెన్ వరకు అన్ని బీజేపీ ఖాతాలో పడాలని సూచించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్మూర్ శాసన సభ్యులు రాజేష్ రెడ్డి మాట్లాడుతూ., గత 10 సంవత్సరాల కాలంలో మోది చేసిన అభివృద్ధి వల్లే మరోసారి కేంద్రంలో బిజేపి అధికారంలోకి వచ్చిందని అన్నారు. కానీ 6 నెలలు గడుస్తున్నా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని అన్నారు. ఉద్యోగాలు, మహా లక్ష్మి పథకాల అమలు, రైతు రుణ మాఫీ, రైతు బంధు అమలు వంటి హామీల అమలుకై నిరుద్యోగులు, మహిళలు, రైతుల పక్షాన బీజేపీ రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నెరెళ్ళ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే గంగారాం, బీజేపీ నాయకులు మురళీధర్ గౌడ్, బాణాల లక్ష్మారెడ్డి, చిన్న రాజులు, పైలా కృష్ణారెడ్డి, రంజిత్ మోహన్, రాము, రవీందర్ రావు, శ్రీనివాస్, విపుల్, భరత్, నరేందర్, మరియు మోర్చల జిల్లా అధ్యక్షులు, జిల్లా పదాధికారులు, పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి రైతుల తరపున సీఎం రేవంత్ రెడ్డికి

### కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



ఎల్లారెడ్డి, జూలై 17, సూర్య మేజర్ న్యూస్

కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ.. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు.. ఇచ్చిన హామీని నిలబెడుతూ రైతులందరికీ రైతు రుణమాఫీ ప్రక్రియను ఈనెల 18 గురువారం ప్రారంభించనున్నట్లు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ., ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రైతులందరికీ రుణాలు ఉన్నాయని. ఆ రుణాలన్నింటినీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ రుణమాఫీ ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తాను కూడా సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు పలుమార్లు రైతు రుణమాఫీని చేయాలని కోరినట్లు తెలిపారు. జూలై 18న మొదటి విడతలో భాగంగా లక్ష రూపాయలు రుణమున్న రైతులందరికీ, రైతు రుణమాఫీ చేయనున్నట్లు వారి ఖాతాలో రుణమాఫీ నిధులు జమా కానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం కావడం తనకు సంతోషంగా ఉందని, నియోజక వర్గంలోని రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రుణమాఫీ సంబరాలకు సిద్ధంగా ఉండాలని, తాను కూడా ఈ రుణమాఫీ సంబరాలలో పాల్గొంటానని ఎమ్మెల్యే తెలిపారు. రుణమాఫీ ప్రక్రియను చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు, రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.



# కలిసికట్టుగా ముందుకు సాగాలి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి.

- మొక్కలు నాటిన ఎమ్మెల్యే, మునిసిపల్ చైర్పర్సన్.
- అధికారులతో కలిసి మార్కెట్ యార్డ్ పరిశీలన.





ఆర్మూర్ ప్రతినిధి, జూలై 17, సూర్య మెజర్ న్యూస్

ఆర్మూర్ ప్రాంత అభివృద్ధి కోసం ఐక్యతతో ముందుకు సాగాలని బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆర్మూర్ పట్టణంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయం మెయిన్ గేట్ ను మున్సిపల్ చైర్పర్సన్ లావణ్య శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. కొత్త బస్టాండ్ ప్రాంతంలో గల వ్యవసాయ మార్కెట్ యాడ్ స్థలాన్ని పరిశీలించారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య శ్రీనివాస్ లు మాట్లాడారు. పార్టీలకతీతంగా కలసికట్టుగా అభివృద్ధి కోసం పాటుపడాలని ఎమ్మెల్యే సూచించారు. ఆర్మూర్ పట్టణంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తానన్నారు. అభివృద్ధి కోసం నిధుల మంజూరు విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రులను కోరుతామన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి, పెర్కిట్ గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నట్లయితే ఆయా వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్పర్సన్ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. అభివృద్ధిలో అవినీతికి తావు లేకుండా పాలన సాగాలన్నారు. పార్టీలకు, కులాలకు అతీతంగా కలిసి మెలిసి తగిన సూచనలు సలహాలు అందించాలని కోరారు. ఎలాంటి రౌడీయిజాన్ని ప్రోత్సహించేది లేదని స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్పర్సన్ లావణ్య శ్రీనివాస్ మాట్లాడారు. మున్సిపల్ పరిధిలో ప్లాస్టిక్ నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నామని చెప్పారు. మున్సిపల్ నూతన భవన నిర్మాణం కోసం 16 కోట్ల నిధులు మంజూరు కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పట్టణంలో డ్రైనేజీ రోడ్లు విద్యుత్ దీపాలు స్తంభాల సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గం ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డిల సహకారంతో పట్టణ అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. అదేవిధంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ద్వారా వైద్య సిబ్బందితో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె చెప్పారు. అనంతరం కొత్త బస్టాండ్ ప్రాంతంలో గల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్పర్సన్ లు సందర్శించారు. మార్కెట్ యార్డ్ పరిసరాల్లో ప్రహరి గోడ చుట్టూ మడిగెల నిర్మాణం చేపట్టడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. మున్సిపల్ ఆదాయానికి నిధులు సమకూరే విధంగా అధికారులతో కలిసి సమీకరణలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్ను, కాంగ్రెస్ నాయకులు అయ్యప్ప శ్రీనివాస్, బిజెపి నాయకులు ఆకుల శ్రీనివాస్, కంచెట్టి గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గర్భిణీ మహిళకి...
## రక్తదానం చేసిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు

కామారెడ్డి రూరల్, సూర్య మేజర్ న్యూస్, జూలై 17

కామారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న భవాని అనే గర్భిణీ పేషంట్ ఆపరేషన్ నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులను సంప్రదించడం కామారెడ్డి పట్టణంలోని ఒక ప్రైవేట్ స్కూల్లో విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయుడు స్వామి సహకారంతో వారికి కావలసిన బి పాసిటివ్ రక్తం సకాలంలో అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ., రక్తం దానం చేస్తే మళ్లీ రక్తం వస్తుంది కానీ, రక్తం అందక పోయిన ప్రాణం తిరిగి రాదు. మనం చేసే రక్తదానం వలన వెలకట్టలేని విలువైన ప్రాణం రక్షించబడుతుంది. యువత మానవత్వంతో స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా ఒక్క ఫోన్ కాల్ చేయగానే వచ్చి రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు స్వామి నీ జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో కె బి స బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## వీధుల్లో.. అంధకారం

- స్థానిక సంస్థలు నిధుల లేమితో పట్టించుకునే పరిస్థితి లేదు..
- దీంతో వీధుల్లో వీధి దీపాలు వెలగక గ్రామాలు అంధకారంలో మగ్గుతున్నాయి.
- వెలగని వీధి దీపాలు పట్టించుకోని అధికారులు

రాజంపేట, జూలై 17, సూర్య మేజర్ న్యూస్

రాజంపేట గ్రామంలో వివిధ వీధులలో వెలగని వీధిలైట్లు దర్శనమిస్తున్నాయి. గ్రామస్తులు ఎన్నో రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. కానీ అధికారులకు మాత్రం ఏం పట్టడం లేదు. ఇక నైనా అధికారులు మేలుకోవాలని, వీధి దీపాలను వర్షాకాలంలో దృష్టిలో పెట్టుకొని 3వ వార్డు లో వీధి దీపాల సరిచేయలని పలువురు కోరుచున్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

బీర్కూర్, జూలై 17, సూర్య మేజర్ న్యూస్

బీర్కూర్ గ్రామానికి చెందిన బాధితుడి కి బుధవారం రోజున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు గారితో బాధితుడి కి అందచేశారు రేవంత్ రెడ్డి గారి పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరడమే మా యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.. ఈ కార్యక్రమములో బీర్కూర్ పట్టణ నాయకులు సందీప్ పటేల్, శశికాంత్ , అవారిగంగారం, యామ రాములు, రాజు , మన్నాను, అరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎడపల్లిలో యువకుడు అదృశ్యం.

ఎడపల్లి, జూలై 17, సూర్య మేజర్ న్యూస్



మొగిలి పెద్ద సాయిలు (ఎడపల్లి) గ్రామ నివాసి పోలీస్ స్టేషన్ కి వచ్చి తన తమ్ముడు మొగిలిచర్ల చిన్నసాయిలు వయస్సు (32) సంవత్సరాలు గ్రామం (ఎడపల్లి) అను అతడు తేదీ 11/07/2024 రోజున కూలీ పనికి వెళ్తున్న అని చెప్పి ఇప్పటి వరకు తిరిగి రాకపోయేసరికి, బంధువుల ఇండ్లలో వెతికి అతని ఆచూకీ తెలియకపోవడంతో ఈరోజు దరఖాస్తు ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, అతని ఎత్తు సుమారు 5.2 అడుగులు ఉంది తెలుగు, హిందీ భాషలు మాట్లాడగలరు అని ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలియజేసారు. ఆచూకీ లభించిన యెడల ఎడపల్లి పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వగలరు.

## వీరశైవ గురువులచే ధర్మ రక్షణ బిక్షా కార్యక్రమం

బోధన్, జూలై 17, సూర్య మేజర్ న్యూస్



నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని స్థానిక పురాణే మఠ సంస్థాన్ ఆధ్వర్యంలో వీరశైవ ధర్మ రక్షణకై ఆషాఢ మాసంలో గురు లింగ జంగమ యొక్క గురుపరంపరలో భాగమైన ధర్మ బిక్ష కార్యక్రమంను మఠ నిర్వాహకులు పురాణే అజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం గత సంవత్సరం ఆషాడం నుండి ప్రారంభించడం జరిగిందని వీరశైవ లింగాయతులు తమ గురువులైనటువంటి వీరశైవ జంగమలను పూజించి, భిక్ష సమర్పించడం వీరశైవ ధర్మ ఆచారమని, దీనివల్ల గురు శిష్య బంధం బలపడుతుందని, ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియని, తరువాత తరాల వీరశైవులకి ఒక మార్గ నిర్దేశం అని పలువురు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పురాణే అజయ్ కుమార్, శంకరప్ప రాచప్ప, నర్సింగప్ప, పురాణే దిలీప్ కుమార్, కర్నే హనుమంతరావు, గంగాధర్, వైద్యనాథ్, చెన్నప్ప, రమేష్, నాగభూషణం తదితర వీరశైవ జంగమ లింగాయత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం రాయితీలు కల్పిస్తుంది

### ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

బిక్కనూర్, జూలై 17, సూర్య మేజర్ న్యూస్



పరిశ్రమల స్థాపనకు కేంద్ర ప్రభుత్వం రాయితీలు కల్పిస్తుందని, యువకులు, నిరుద్యోగులు కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్ర శివారులో 44వ జాతీయ రహదారిపై ఏర్పాటుచేసిన జీకే పెట్రోల్ బంకును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల స్థాపన ద్వారా నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని, యువత వివిధ రంగాలలో నైపుణ్యమున్న వాటిని ఎంచుకొని రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డి గారి రమేష్ రెడ్డి, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఉప్పరి రమేష్, నర్సింలు, ఏక్ నాథ్, పెట్రోల్ బంకు యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన పోలీస్ సిబ్బంది.

రుద్రూర్, జూలై 17, సూర్య మేజర్ న్యూస్

వన మహోత్సవంలో భాగంగా రుద్రూర్ మండలంలోని అక్బర్ నగర్ గ్రామంలో బుధవారం రుద్రూర్ ఎస్సై అప్పారావ్ అధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడారు.. నాటిన మొక్కలను పరిరక్షించాలని గ్రామస్తులను కోరారు. ఆయనతో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పట్టా పాసుబుక్కుతో రుణమాఫీ హర్షణీయం



కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 17

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాస్ బుక్ ఆధారంగానే రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించడం పట్ల మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు అంకన్న గారి నాగరాజు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., రైతుల కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డు పరిగణాలలోనికి తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేయడం రైతన్నకి శుభపరిణామమని, తొలి విడతగా 18వ తేదీన అర్హులైన రైతులందరికీ లక్ష రూపాయల వరకు రుణమాఫీ డబ్బులు వారి ఖాతాల్లో జమ చేయబడుతున్నాయి. రుణమాఫీ కి రేషన్ కార్డు నిబంధన పెట్టారన్న అంశంపై ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున్న పెట్టాలనుకున్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి పాస్బుక్ ఆధారంగానే రైతు కుటుంబానికి రెండు లక్షల పంట రుణమాఫీ వర్తిస్తుందన్నారు. కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డు అంశాన్ని పరిగణలోనికి తీసుకోవాలని నిర్ణయం తీసుకుని ఆదేశాలు ఇవ్వడం పట్ల ప్రతిపక్షాల కుట్రను తిప్పి కొట్టి రైతులకు తీపి కబురు అందించారని ప్రజా ప్రభుత్వం అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రైతుల రుణమాఫీకి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రైతుల గుండెల్లో చిరగని ముద్ర వేసుకోబోతున్నారు. ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి వర్గానికి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి రైతాంగం పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

## పేలిన గ్యాస్ సిలిండర్... తృటిలో తప్పిన ప్రాణ నష్టం





బిక్కనూర్, జూలై 17, సూర్య మేజర్ న్యూస్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో బుధవారం ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తుప్పాతుల సత్యవ్వ అనే వృద్ధురాలు నివాసం ఉంటున్న ఇంట్లో ఒక్కసారిగా గ్యాస్ నుండి మంటలు రావడంతో సత్యవ్వ అరుపులు కేకలతో బయటకు వచ్చింది. వెంటనే గ్యాస్ సిలిండర్ పేలడంతో రేకుల ఇల్లు పూర్తిగా ధ్వంసం అయింది. దీంతో తృటిలో సత్యవ్వ ప్రాణాపాయం నుండి బయటపడింది. విషయం తెలుసుకున్న స్థానికులు ఘటన స్థలానికి చేరుకొని ప్రాణాపాయం నుండి బయటపడ్డ సత్యవ్వను పరామర్శించారు. కాగా గ్యాస్ సిలిండర్ పేలి మంటలు చెలరేగడంతో ఈ విషయాలు దాచుకున్న లక్ష రూపాయల నగదు ఇతర నిత్యవసర సరుకులు కాలిపోయాయి. సత్యబకు ఇద్దరు కొడుకులు ఉన్న ఆమె ఒంటరిగా జీవిస్తుంది. సత్యవను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు కోరారు.

## హైకోర్టు ప్లీడర్ గా కామారెడ్డి జిల్లా వాసి

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 17

హైకోర్టు ఫీడర్ గా కామారెడ్డి జిల్లా దోమకొండ మండలానికి చెందిన గొట్టిముక్కుల గ్రామానికి చెందిన నారా గౌడ్ కుమారుడు పి.శ్రవణ్ కుమార్ గౌడ్ ను నియమించింది. వీరు హైకోర్టులో ప్రభుత్వ కేసులను వాదించనున్నారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం గొట్టిముక్కుల గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ పదవ తరగతి వరకు కామారెడ్డి లో అభ్యసించి ఉన్నత చదువులను హైదరాబాదులో అభ్యసించాడు. హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. హైకోర్టు ద్వారా అసోసియేషన్ ట్రెజరర్ గా కూడా పనిచేశారు. శ్రవణ్ కుమార్ గౌడ్ చేసిన సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన ప్రభుత్వ ప్లీడర్ గా నియమించింది. శ్రవణ్ కుమార్ గౌడ్ ను హైకోర్టు ప్లీటర్ గా నియమించడంతో కామారెడ్డి జిల్లా వాసులు హర్షణ వ్యక్తం చేశారు.



## బిచ్కుంద మండలం నుండి
# జిల్లా కార్యవర్గ సమావేశానికి తరలివెళ్లిన పార్టీ శ్రేణులు

బిచ్కుంద, జూలై 17, సూర్య మేజర్ న్యూస్
బుధవారం నిర్వహించిన భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశానికి జుక్కల్ నియోజకవర్గం లోని బిచ్కుంద మండలం నుండి జిల్లా కేంద్రానికి బిజెపి పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. జుక్కల్ నియోజకవర్గం నుండి జిల్లా స్థాయి బాధ్యతలు మరియు మండల అధ్యక్షుల, బాధ్యతలు చేపట్టిన జనరల్ సెక్రెటరీ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి, కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కుమారి అరుణా తార,కామారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తలు పాల్గొని పార్టీ పటిష్టత కోసం ప్రజల్లోకి వెళ్లేలా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలపై చర్చించినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమానికి బిచ్కుంద మండలం నుండి బీజేవైఎం కామారెడ్డి జిల్లా సెక్రెటరీ షెట్టిపల్లి విష్ణు, బిచ్కుంద మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి జాదవ్ పండరి మల్లికార్జున్ లతో మండలానికి చెందిన బిజెపి పార్టీ కార్యకర్తలు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.



# బాధిత కుటుంబ సభ్యులకు చెక్కుల పంపిణీ చేసిన విండో చైర్మన్



బిక్కనూర్, జూలై 17, సూర్య మేజర్ న్యూస్
మండలంలోని రామేశ్వరపల్లి గ్రామంలోని స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో బుధవారం విండో చైర్మన్ నాగర్తి, భూమి రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా విండో చైర్మన్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన లింగారెడ్డి ప్రమాదవశత్తు మృతి చెందడంతో అతడి భార్య వినోదకు అలాగే గ్రామంలోని పైతరి గంగరాజు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందడంతో అతని భార్య పుష్పలతకు జేపీ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన చెరో లక్ష రూపాయల చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు ప్రమాదవశత్తు మృతి చెందిన ఇద్దరు రైతులు తమ విండోలో సభ్యత్వం ఉన్నందున ఈ యొక్క ఇన్సూరెన్స్ అందిందన్నారు ఈ కార్యక్రమంలో విండో పాలకవర్గ సభ్యులు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# కల్తీకల్లుతో ప్రాణాలు పోతున్న పట్టించుకోరా...

బిక్కనూర్, జూలై 17, సూర్య మేజర్ న్యూస్
కల్తీకల్లు తాగి ఎంతోమంది నిరుపేదలు చనిపోతున్నా పట్టించుకోరా అంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు ఎక్సైజ్ అధికారులను ప్రశ్నించారు. మంగళవారం మండల కేంద్రంలోని పలు దాబాలను అధికారులు తనిఖీ చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొట్టి గిని శంకర్, కార్యదర్శి లక్ష్మణ్, నాయకులు రవి,, బాలరాజు అధికారుల వద్దకు వెళ్లి కల్తీకల్లు విషయంపై అధికారులను నిలదీశారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో కల్తీకల్లు విచ్చలవిడిగా అమ్ముతున్నారని చెప్పారు. దీంతో నిరుపేద కుటుంబాలు అనారోగ్యంతో చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కల్తీకల్లు అమ్మకాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. దాబా హోటళ్లపై దాడులు చేస్తే మీకు డబ్బులు వస్తాయి కాబట్టి దాడులు చేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే కల్తీ కల్లు



అరికట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఉన్నారు.

# 108 అంబులెన్స్ లో ప్రసవం.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి,
జూలై 17, సూర్య మేజర్ న్యూస్
కామారెడ్డి జిల్లాలోని తాడ్వాయి మండలం కనకల్ గ్రామానికి చెందిన, చిన్నగారి సుమలత 19 సం.లు. ఆమెకి పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ కు ఫోన్ చేయగా.. అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకుని, తక్షణమే సుమలత ని హాస్పిటల్ కు తరలిస్తుండగా పురిటి నొప్పులు అధికం అవడంతో, కష్టపడి అంబులెన్స్ లో సుఖ ప్రసవం చేశారు. మొదటి ప్రసవం కావడంతో ఆడ బిడ్డకు బొడ్డు తాడు మెడలో చుట్టుకొని రావడంతో 108 సిబ్బంది అప్రమత్తతో చాకచక్యంగా ప్రసవం చేశారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని, తదుపరి వైద్య సేవల నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కామారెడ్డి లో చేర్పించారు. 108 అంబులెన్సు సిబ్బంది ఈఎంటి ప్రభాకర్, పైలట్ ప్రశాంత్ లను కుటుంబసభ్యులు అభినందించినారు.



## కుక్కల బెడద తో మున్సిపల్ చైర్ పర్సన్ కి
### వినతి పత్రాన్ని అందజేసిన మాజీ కౌన్సిలర్ జూలూరి సుధాకర్

కామరెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 17



కామారెడ్డి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ, అశోక్ నగర్, స్నేహపురి, ప్రగతి నగర్ కాలనీ ప్రాంతాలలో కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందున వీధుల్లో చిన్నపిల్లలకు ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున ఈ యొక్క విషయాన్ని మాజీ కౌన్సిలర్ జూలూరి సుధాకర్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా చైర్ పర్సన్ వెంటనే స్పందించి కుక్కల బెడద లేకుండా చూడాలని మున్సిపల్ అధికారులకు తెలియజేయడం జరిగింది.

# పెద్ద మల్లారెడ్డి లో పర్యటించిన కేంద్ర బృంద సభ్యులు

బిక్కనూర్, జూలై 17, సూర్య మేజర్ న్యూస్
మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో జాతీయ బృంద సభ్యులు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులో ఇటీవల నిర్వహించిన జాతీయ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అనంతరం కేంద్ర బృంద సభ్యులు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు సంతృప్తికరంగా ఉన్నాయని సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు కరుణాకరన్, శ్రీకృష్ణ పవర్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి, ఉపాధి హామీ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

